

నేటి దినపత్రిక
# సూర్య
www.suryatelugudaily.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, మహబూబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ
శుక్రవారం 24 , నవంబర్ 2023



# జాగ్రత్తగా ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

## కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

**భూపాలపల్లి, సూర్య ప్రతినిధి . నవంబర్ 23 మేజర్ న్యూస్:**

అసెంబ్లీ ఎన్నికల కోసం ఈవీఎంత్రాల కమిషన్ ప్రక్రియ అధికారులు జాగ్రత్తగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు.గురువారం భూపాలపల్లి అంబేద్కర్ స్టేడియం సమీపంలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా మాట్లాడుతూ,లి భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 23 మంది అభ్యర్థులు ఎమ్మెల్యే గా పోటీ చేస్తున్నారని, అదనపు బ్యాలెట్ యూనిట్ల రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, ఈవిఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించామని అన్నారు.




## సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ను గెలిపిస్తాయి

### ఎమ్మెల్యే హరిప్రియ




## నేడు భూపాలపల్లికి ముఖ్యమంత్రి కేసీఆర్ రాక

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గండ్ర ఎమ్మెల్సీ సారయ్య భారీ జన సమీకరణకు కసరత్తు





**భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్:** నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రానికి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వాద యాత్ర బహిరంగ సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. 24 శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. జిల్లాలోని అన్ని మండలాల నుండి పెద్ద ఎత్తున ముఖ్యమంత్రి బహిరంగ సభకు జన సమీకరణ కోసం కసరత్తు చేస్తున్నారు. భూపాలపల్లి టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య ల ఆధ్వర్యంలో గురువారం బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించారు. హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించారు. అసెంబ్లీ ఎన్నికకు సమయం దగ్గర పడడంతో భారీగా జన సమీకరణ చేసేందుకు నాయకులు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో నేడు 24 శుక్రవారం సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ జరగనుంది.

# ఇంటిపోరుతో బిఆర్ఎస్ సతమతం

-మానుకోట బిఆర్ఎస్ లో ముసిరిన రాజకీయ ముసలం
-నివురుగప్పిన నిప్పులా మానుకోట బిఆర్ఎస్
-మానుకోట బిఆర్ఎస్ కంచుకోట కు బీటలు
-ఊపర్ నిశాని.. అందర్ పరేషాన్
-లీడర్లు కలిసినా ,క్యాడర్ ససేమిరా అంటున్న వైనం
-అంతా ఒక్కటే అంటూ శఠగోపం పెట్టేనా ..
-కడుపులో లేనిది కౌగిలించుకుంటె వస్తదా అంటున్న రాజకీయ విశ్లేషకులు...
-ఎమ్మెల్యే అభ్యర్థితో కలిసిరాని ఎమ్మెల్సీ ,ఉద్యమ కారుల వర్గీయులు
-మూడునెలల ముందే మూకుమ్మడిగా తీర్మానం
-అధిష్టానం ఆదేశాల మేరకే లీడర్ల కవ్వింపు చర్యలు
-అభ్యర్థికి అంటనున్న ఉధ్యమ కారుల సెగ



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య): ఇంటిపోరుతో సతమతవుతూ కంచుకోట గా ఉన్న మానుకోట బిఆర్ఎస్ పార్టీ బీటలు వారుతుంది.నివురుగప్పిన నిప్పులా క్యాడర్ కుమారిల్లుతుంది.మానుకోట బిఆర్ఎస్ లో ముసిరిన రాజకీయ ముసలం చిలికి చిలికి గాలి వాన లా మారింది.ఊపర్ నిశాని అందర్ పరేషాన్ అన్న చందంగా తయారైందిఅక్కడి నాయకుల పరిస్థితి.అధిష్టానం ఆదేశాల మేరకు లీడర్లు కలిసినట్టు పైకి మెరుగులు దిద్దుకున్నాహలోగుట్టు పెరుమాళ్ళ కెరుక ఆ ఐదుగురు గుట్టు వారి క్యాడర్ చేతిలో మాయల మరాఠీ ప్రాణం చిలుకలో దాచినట్లుంది. లీడర్లు కలిసినా ససేమిరా అంటున్న క్యాడర్ వైఖరి తో ఓడించి తీరుతామని భీష్మించుకు కూర్చున్న ఉధ్యమ కారుల నిరసన సెగ ఒక వైపు, మరోవైపు ఎమ్మెల్యే అభ్యర్థి శంకర్ నాయక్ కు వ్యతిరేక పవనాలు వీస్తున్న తరుణం లో అసమ్మతి నేతలను కలిసి బుజ్జగింపు చర్యలు చేపట్టకుండా అభ్యర్థి నిమ్మకు నీరెత్తినట్లు ,ఇంచార్జులేమో అంటీముట్టనట్లు ఉంటున్నారని పలు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎమ్మెల్సీ వర్గీయులు ఇప్పటికే బీఆర్ ఎస్ పార్టీ కి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎంపీ కవిత డోర్నకల్ నియోజకవర్గ ఇంచార్జి అటు బిజీగా ప్రచారం నిర్వహిస్తున్నారు.వారి వర్గీయుల వైఖరి ఎలా ఉంటుందో సైలెంట్ పైన ఉంది.అలాగే ప్రతి మండల స్థాయి లో కీలక బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ బీఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు.ఉధ్యమ నాయకుల వర్గీయులు మూడు నెలల ముందే మూకుమ్మడిగా తీర్మానం చేసుకుని భీష్మించుకు కూర్చున్నారు.ఏది ఏమైనప్పటికీ మేమంతా ఒక్కటే అంటూ అభ్యర్థి శంకర్ నాయక్ కు శఠగోపం పెడతారనేది తేటతెల్లమైంది.ఈ సారి బీఆర్ఎస్ కు చేయి ఇచ్చేనా అని పలువురు గుసగుసలు ఆడుతున్నారు.

## సీనియర్ న్యాయవాది మల్లికార్జునరావు మృతి పట్ల బార్ సంతాపం

వరంగల్ లీగల్ :నవంబర్ 23 :మేజర్ న్యూస్ (సూర్య)సీనియర్ న్యాయవాది వరంగల్ పట్టణానికి చెందిన ముదిగొండ మల్లికార్జునరావు ఆకస్మిక మృతి పట్ల వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, ఇరు జిల్లాల న్యాయవాద సంఘాలు గురువారం వేరువేరుగా సంతాపం ప్రకటించాయి. వరంగల్ ప్రధాన కోర్టులో ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలో సంతాప సమావేశాన్ని ఏర్పాటు చేసి మృతి చెందిన న్యాయవాది మల్లికార్జున రావుకు సంతాప ప్రకటించారు. అనంతరం వరంగల్ బార్ అసోసియేషన్ హాల్లో వరంగల్, హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతాప సమావేశంలో సీనియర్ న్యాయవాది మల్లికార్జునరావు మృతి పట్ల ఇరు జిల్లాల న్యాయవాదులు సంతాపం ప్రకటించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీనియర్ న్యాయవాది మల్లికార్జునరావు అనేక సివిల్ కేసులు తనదైన శైలిలో వాదించి గెలిపించి బాధితులకు న్యాయం చేశారని, స్థానిక ఎంజీఎం సెంటర్ లోని అత్యంత విలువైన రాజరాజేశ్వరి



దేవస్థాన భూమికి సంబంధించిన కేసును దేవస్థానం తరపున వాదించి గెలిపించారని దేవస్థాన చైర్మన్, సీనియర్ న్యాయవాది వద్దిరాజు వెంకటేశ్వరరావు ఆయన సేవలను కొనియాడారు. మల్లికార్జునరావు పది రోజుల క్రితం వరకు కూడా పలు కేసుల్లో కోర్టుకు హాజరయ్యారని, ఇంతలోనే ఆకస్మికంగా అనారోగ్యానికి గురై మరణించడం చాలా బాధగా ఉందని సీనియర్ న్యాయవాది చామర్తి ప్రభాకర్ రావు అన్నారు. అనంతరం మల్లికార్జునరావు శిష్యులు సీనియర్ న్యాయవాది చకిలం ఉపేందర్, సీనియర్ న్యాయవాదులు పి మురళీధర్ రావు, ఎం సదాశివుడు తదితరులు మాట్లాడారు. సీనియర్ న్యాయవాది మల్లికార్జునరావుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్ మోహన్, శ్యాంసుందర్ రెడ్డి, ప్రభుత్వ న్యాయవాది శ్యాంసుందర్రావు, వరంగల్ న్యాయవాద సంఘం ఉపాధ్యక్షులు ఆనందరావు, సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్, పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు


## నూతన వధూవరులను ఆశీర్వదించిన కొమ్మూరు ప్రశాంత్ రెడ్డి గారు



జనగామ ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ మండలం ఎర్రగోల్ల పహాడ్ (పెద్ద తండా) గ్రామంలో తేజావత్ లక్ష్మణ్ గారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి గారుఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు చీర్రా సత్యనారాయణ రెడ్డి ఎర్రగొల్లపహాడ్ మాజీ సర్పంచ్ బైరగోని చంద్రం, షామీర్పేట మాజీ ఎంపీటీసీ మహేందర్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శేఖర్ గ్రామ శాఖ అధ్యక్షులు తేజావత్ లక్ష్మణ్ తేజావత్ నరసింహ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు శివ నరసింహ వీరన్న తదితరులు పాల్గొన్నారు

## ఈనెల 24వ తేదీ నుండి పోస్టల్ బ్యాలెట్ స్వీకరణ...

**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):**



ఈనెల 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక నేడు ఒక ప్రకటనలలో తెలిపారు.101 డోర్నకల్ నియోజకవర్గం చెందిన ఉద్యోగులు 24వ తేదీ ఉదయం 9:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు 27వ తేదీ వరకు వినియోగించుకోవచ్చు అన్నారు.అదేవిధంగా 102 మహబూబాబాద్ నియోజకవర్గం కు చెందిన ఉద్యోగులు 24వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు 27వ తేదీ వరకు వినియోగించుకోవచ్చు అన్నారు మహబూబాబాద్ నియోజకవర్గం ఉద్యోగులు ఆర్డీవో కార్యాలయం నందు ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్లను అందజేయాల్సి ఉంటుందన్నారు.

## సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ ను గెలిపిస్తాయి

**గార్ల నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)**

గత పాలకులకు భిన్నంగా గడిచిన ఐదేళ్లలో ఇల్లందు నియోజకవర్గంలోని గార్ల మండలాన్ని అభివృద్ధి చేశానని మళ్లీ ఆశీర్వదిస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్ ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం నాడు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అందించే పథకాల గురించి క్లుప్తంగా ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు.స్థానిక నెహ్రూ సెంటర్ లో ఎమ్మెల్యే హరిప్రియ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో పల్లెనిద్ర పాదయాత్ర కార్యక్రమం చేపట్టి మండలంలో నెలకొన్న సమస్యలను ప్రజల ద్వారా తెలుసుకొని అన్ని గ్రామాలలో సిసి రోడ్లు నిర్మించడం జరిగిందని అలాగే రాంపురం మద్దివంచ గ్రామపంచాయతీ ప్రజల చిరకాల కోరిక అయిన పాకాల ఏటి పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కు 15 కోట్ల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బిఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చి ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో జిల్లా పరిషత్ చైర్మన్ బిందు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు శీలంశెట్టి రమేష్ మండల కార్యదర్శి లింగాల ఉమేష్ రైతు బంధు సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ రెడీమల్ల ఉమేష్ మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండేవాడిని..ఆదరించండి

# ఇతరులకు ఓటు వేసి ఆగం కావద్దు

**మంత్రి అయిన తండాలోనే ఉంటా...**
**చివరి సారి మర్చిపోని అభివృద్ధి చేస్తా**
**ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్**





**మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్23,మేజర్ న్యూస్(సూర్య):** అందుబాటులో ఉండేవాడిని.. తనను అధరించిలని ఇతరులకు ఓటు వేసి ఆగం కావద్దని,మీకు అందుబాటులో తండాలోనే ఉంటానని... చివరి సారి మర్చపోని అభివృద్ధి చేస్తానని మెప్పుపోంతుతానని ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అమ్మపాలెం, బంజర, ఉయ్యాలవాడ,వెన్నారం, గుర్రలకుంట తండా, రాము తండాల్లో పర్యటించారు. మున్సిపల్ కేంద్రంలో జరిగిన రోడ్డు షోలో పట్టణ కార్యకర్తలు నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఆట, పాటలతో, కోలాటాల నడుమ పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముత్యలమ్మ గుడి సెంటర్ లో జరిగిన సమవేశంలో ఆయన మాట్లాడారు.గత 40 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తు వస్తునాని ప్రజల ఆశ్వీర్వదంతో 6 సార్లు ఎమ్మెల్యే గా గెలుపోంది నియోజకవర్గాని అభివృద్ధి బాటలో నడిపించినని.. ఇప్పుడు జరిగేవ తన చివరి ఎన్నికలు అని తనకే ఓటు వేయాలని మిమ్మల్ని అభ్యర్దిస్తూన్నని అన్నారు. తన రాజకీయ జీవితంలో చివరి సారిగా జరుగుతున్న ఎన్నికలలో కారు గుర్తుపై ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కూతవేటు దూరంలోనే తాను ఇక్కడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వారికి కష్టసుఖాల్లో ఎప్పుడూ తోడుంటానన్నారు.ప్రజలు గమనించి ఓటు వేయాలని చెప్పుడు మాటలు విని ఓటును వృధా చేసుకోవదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు నున్నరమణ, ఎంపీపీ బాలు నాయక్,సర్పంచుల ఫోరం అధ్యక్షులు బోసు వెంకన్న, సర్పంచులు రాంబాయి శంకర్, సీతరామయ్య, నల్లబెల్లి రమేష్,గుద్దేటి మల్లయ్య, జానకీ వెంకట్రామ్, నున్న జయలక్ష్మి జగన్, ఇస్లావత్ రాంచంద్రు, చైర్మన్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం,యూత్ నాయకులు హరిష్ నాయక్. బోయిస సందీప్, కౌన్సిలర్లు కోండెటి హేమ చంద్ర శేఖర్,బసిక అశోక్, బోడ అమల హరిలాల్,వీరన్న, తేజావత్ సంధ్య రమేష్, అరుణ మదు, శరత్, సురేందర్ జైన్, వీరన్న,పోటు జనార్దన్, పర్వీన్ సలీం,యశోదర్, కోఆప్షన్ సభ్యులు రోడ్డ ప్రతాప్, అజిత్ మియా, మల్లికాంబ శ్రీనివాస్, రాంభద్రం, గొర్ల సత్తిరెడ్డి, మైనార్టీ నాయకులు గౌస్,జంబు,వాజీద్, కేశబోయిన వెంకటేష్, జాల నరేష్, బొబ్బాల ఉపేందర్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## భాదిత కుటుంబ సభ్యులకు పరామర్శ







**సీరోల్ నవంబర్ 23: మేజర్ న్యూస్ (సూర్య)**
నల్లెల్ల గ్రామం పరిధిలోని సూర్యతండా లో అజ్మీర.రాములు సతీమణి ఈరమ్మ ఇటీవల స్వర్గస్తులవగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా.రామచంద్రరెడ్డి రైతు సమన్వయ సమితి అధ్యక్షులు చంద్రారెడ్డి బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నిమ్మలగంటి.కృష్ణామూర్తి మైనారిటీ నాయకులు ముస్తఫాజి యువజన సంఘం నాయకులు బండి.దీపక్ గౌడ్ సూర్యతండా వార్డు సభ్యులు మంగీలాల్,బిచ్చురాం, తండా యూత్ నాయకులు జయంత్, తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ ఓటింగ్ ప్రవేశపెట్టినందుకు
# రుణపడి ఉంటాం..

**కేసముద్రం,నవంబర్ 23, మేజర్ న్యూస్ (సూర్య):**
హెూమ్ ఓటింగ్ ప్రవేశపెట్టినందుకు భారత ఎన్నికల సంఘానికి ఆజన్మాంతం రుణపడి ఉంటామని 100 శాతం దివ్యాంగుడు రమేష్ జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక కు రెండు చేతులు ఎత్తి నమస్కరించారు. గురువారం ఈనెల 23 నుండి 25వ తేదీ వరకు చేపడుతున్న హెూం ఓటింగ్ ను కేసముద్రం మండలం ధర్మారం రెవెన్యూ గ్రామ పరిధిలోని వెంక్యా తండాలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక పర్యటించి సహాయ రిటర్నింగ్ అధికారితో కలిసి హెూమ్ ఓటింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు,100 శాతం వికలాంగత్వంతో దివ్యాంగుడు కునుసోత్ రమేష్ నడవలేని పరిస్థితిలో ఉన్నందున భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు హెూం ఓటింగ్ ఏర్పాటు చేసి ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చేయడంతో రమేష్ తన రెండు చేతులెత్తి ఎన్నికల కమిషన్ కు నమస్కరించారు.నడవలేని పరిస్థితిలో ఉన్న 100 శాతం దివ్యాంగుడు నని నాలాంటి వారికి ఇంటి వద్దనే ఓటు హక్కు కల్పించడం నేను చేసుకున్న అదృష్టం అన్నారు. ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రానికి వెళ్లాలంటే ఎన్నో అవస్థలు పడేవాడినని కుటుంబ సభ్యులను బతిమి లాడే పరిస్థితి ఉండేదని ప్రభుత్వం మాలాంటి వారిని గుర్తించినందుకు ఎల్లప్పడికి రుణపడి ఉంటామన్నారు.కలెక్టర్ వెంట కేసముద్రం సహాయ రిటర్నింగ్ అధికారి దామోదర్, హెూం ఓటింగ్ బృందం తదితరులు పాల్గొన్నారు.



# శంకర్ నాయక్ గెలుపు ఖాయం

**మళ్లీ వచ్చేది కారే.గెలిచేది సారే.**
**తండాలను గ్రామపంచాయతీలు**
**చేసినందుకు బి.ఆర్.ఎస్ రుణం**
**తీర్చుకుంటాం.**



**ఇనుగుర్తి నవంబర్ 23 మేజర్ న్యూస్ ( సూర్య):**
ఇనుగుర్తి మండలం లోని ఉమ్మడి కోమటిపల్లి బీఆర్ఎస్ పార్టీ పాతతండా గ్రామ పార్టీ నాయకులు ఇస్లావత్ శ్రీధర్ నాయక్ ఇస్లావత్ బిచ్చ నాయక్ భాధా వత్ సైదులు నాయక్.ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు రాజకీయాలకతీతంగా బీఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని తెలంగాణ ప్రజలు అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నారని, సంక్షేమ విషయంలో అధినేత కేసీఆర్ రాజీపడే ప్రసక్తి లేదని,పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. కావున ప్రజలు అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, కేసిఆర్ రైతులకు రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు ఉచిత కరెంటు, ఇస్తూ రైతులను అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వం దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా మారిందని, అన్ని వర్గాలకు న్యాయం జరిగే విధంగా, దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ఆలోచించని విధంగా కేసీఆర్ అన్ని విధాల వినూత్న పథకాలు ప్రవేశపెట్టడమే గాక విజయవంతంగా అమలు చేశారని, అలాంటి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీని తప్పకుండా మూడోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని,లేకపోతే మనమే తీవ్రంగా నష్టపోతామని తెలిపారు. మానుకోటలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శంకరనాయక్ మూడోసారి గెలిపించుకోవాలని రాష్ట్రంలో మన ప్రభుత్వం వస్తుందని మానుకోటలో కూడా మన అభ్యర్థిని గెలిపించుకుంటే మానుకోట ను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. కార్యకర్తలు మరింతగా శ్రమించి ప్రభుత్వం పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అధిక ఓట్లు పడేలా కార్యకర్తలు చూడాలన్నారు. మానుకోట నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాలు, గ్రామాలు, అభివృద్ధి కోసం కోట్ల రూపాయలు మంజూరు చేశారు అన్నారు. మహిళా సంక్షేమ పథకాలు అమలు చేసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు 3000 రూపాయలు, సౌభాగ్య లక్ష్మి,గ్యాస్ సిలిండర్ రూ, 400 రూపాయలు,ఈ ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టో పేద కుటుంబాలకు ఎంతో భరోసాని అన్నారు. కావున ప్రజలంతా ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, గడపగడపకు తిరుగుతూ ప్రచారం చేశారు. మూడోసారి ప్రజాసేవ చేయడానికి ఆశీర్వదించాలని కోరారు.ముచ్చటగా మూడోసారిగా గెలిపించి మంత్రిగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ నరేష్ ఇస్లావత్ దేవేందర్, రాజు బాదావత్ బిక్షపతి ఇస్లావత్ లచ్చిరాం బీఆర్ఎస్ కార్యకర్తలు, తాండా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు

**-గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదు**
**-అవినీతి పాలనకు ఆత్మ గౌరవానికి మధ్యన జరుగుతున్న ఎన్నికలు**
**-ఉద్యోగుల,రైతుల ఆత్మహత్యలు ఆగలేదు**
**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి**
**- ఓయూ జేఏసీ నేత శరత్ నాయక్**



మరిపెడ, నవంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య) బీమహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా పట్టణంలో గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ, ఓయూ జేఏసీ,తెలంగాణ నిరుద్యోగ జేఏసి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించి కరపత్రం విడుదల చేశారు.తెలంగాణ రాష్ట్రంలో జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గిరిజన శక్తి రాష్ట్ర కమిటీ మరియు తెలంగాణ నిరుద్యోగ జేఏసీ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు, ఓయూ జెఏసి నేత శరత్ నాయక్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1400 మంది విద్యార్థి, నిరుద్యోగులు చేసిన త్యాగాలను కల్వకుంట్ల కుటుంబం మాత్రమే భోగాలు అనుభవిస్తుందన్నారు.రెండుసార్లు అధికారం ఇచ్చిన ప్రజలను టిఆర్ఎస్ పార్టీ మోసం చేసిందని, గిరిజనులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుపరచలేదని గిరిజనులకు మూడు ఎకరాలు భూమి ఇవ్వనీ ప్రభుత్వం, జీవో నెం.3 రద్దయిన దాని గురించి మాట్లాడనీ బిఆర్ఎస్ ప్రభుత్వం, ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయని బిఆర్ఎస్ ప్రభుత్వం, పోడు భూములకు పూర్తిస్థాయిలో పట్టాలు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం , ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఇష్టం వచ్చినట్టు వేరే పథకాలకు కేటాయించిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకొని గిరిజనులకు ఓట్లు అడుగుతున్నారు అని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ ప్రశ్నించారు,తెలంగాణ సంపదను దోచుకుంటూ రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పులో నెట్టేసి అవినీతి చేస్తూ ఒక్క కుటుంబం మాత్రమే బాగుపడిందని,డోర్నకల్ నియోజకవర్గంలో కూడా రెడ్యానాయక్,ఆయన కుటుంబం వారి అనుచరులు సారాదందా,ఇసుక దందా,రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ దోచుకున్నారని గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్ తెలిపారు,ఉద్యోగుల ఆత్మహత్యలు,రైతుల ఆత్మహత్యలు,గ్రూప్1 పేపర్ లీకేజీ,ఎంసెట్ పేపర్ లీకేజీలు, తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా సర్వనాశనం చేసిన కుటుంబ పాలన నుండి తెలంగాణ తల్లి సంకెళ్లను విడిపించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డా.రాంచంద్రనాయక్ ను ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అవినీతి పాలనకు ఆత్మ గౌరవానికి మధ్యన జరుగుతున్న ఈ పోరాటంలో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం నిలబడే విధంగా కుటుంబ పాలన నుండి, నిరంకుశ, నియంతృత్వ పాలన నుండి నియంత పాలన నుండి,తెలంగాణను విముక్తి పరచాడానికి ప్రజలందరూ చైతన్యవంతులై కేసీఆర్ ను ప్రగతి భవన్ నుండి ఫామ్ హౌస్ కి పంపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బు నాయక్,ప్రధాన కార్యదర్శి విజయ్ నాయక్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవికుమార్ నాయక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భరత్ చౌహన్, జిల్లా గిరిజన శక్తి నాయకులు హేమంత్ నాయక్,దేవేందర్ నాయక్ మరియు పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**కాంగ్రెస్ నాయకులు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొనుగోటి రామారావు, గ్రామ సర్పంచ్ బొమ్మెర అశోక్.**
**ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం.**



**నెల్లికుదురు నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)**
స్థానికేతరుడు బానోత్ శంకర్ నాయక్ ను తరిమికొట్టి స్థానికుడు మానుకోట కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ను గెలిపించుకుంటేనే మహబూబాబాద్ నియోజక వర్గ అభివృద్ధి సాధ్యపడుతుందని... సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యపడుతుందని, తెలంగాణను బంగారు తెలంగాణ చేయాలని లక్ష్యంతోనే 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని సదుద్దేశంతో సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందని.. ఇచ్చిన తెలంగాణను బంగారు తెలంగాణ మాట దేవుడెరుగు కానీ అప్పుల తెలంగాణ మార్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ నాయకులు ఎర్రబెల్లి గూడెం మాజీ పిఎసిఎస్ చైర్మన్ పొనుగోటి రామారావు, ఎర్రబెల్లి గూడెం సర్పంచ్ బొమ్మెర అశోక్ లు అన్నారు. బుధవారం మహబూబాబాద్ నియోజకవర్గ నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి గ్యాస్ సిలిండర్ను 400 కే ఇస్తామని ప్రగల్బాలు పలుకుతున్న కేసీఆర్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న తొమ్మిదిన్నర సంవత్సరాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ఉచిత కరెంటు పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు అనేక సంక్షేమ పథకాలు పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో రెండుసార్లు ఎమ్మెల్యే శంకర్ నాయక్ ను గెలిపిస్తే ఆ గెలుపులో మండలంలోని ఎక్కువ ఓట్లు వేసి గెలిపించిన ఎర్రబెల్లి గూడెం గ్రామానికి ఏం చేశారని విమర్శించారు. ఎర్రబెల్లి గూడెం గ్రామ చెరువుకు నీళ్లు తీసుకొచ్చిన దాఖలాలు కూడా లేవని... అంతేకాకుండా ఎర్రబెల్లి గూడెంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల జాడేలేదని... కోటిన్నర రూపాయలతో కాచికల్లు నుంచి మేషరాశి పల్లి వరకు రోడ్డు మంజూరు అయిందని గత మూడు సంవత్సరాల క్రితం నుంచి ప్రగల్బాలు పలుకుతున్న శంకర్ నాయక్ నేటికీ శంకుస్థాపన చేసిన దాఖలాలు కూడా లేవని విమర్శించారు. మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ను గెలిపించుకుంటేనే ఎర్రబెల్లి గూడెం తో పాటు మహబూబాబాద్ నియోజకవర్గం అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఈసారి అవకాశం ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ మార్చే ప్రయత్నంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొనుగోటి కిషన్ రావు, పల్లె యాకయ్య, పనికెర వెంకట మల్లు, బండారి ఉప్పలయ్య, పనికిర విజేందర్, గుండెబోయిన బాలకృష్ణ, కర్ర వెంకట్ రెడ్డి, జీ. అశోక్, మంద శ్రీను, పెదకాసు యాకయ్య, నర్రావుల శ్రీను, యశోద, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ టిపి పార్టీ నుండిబారాసల చేరిన రాము నాయక్

## కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించిన శంకర్ నాయక్....

నెల్లికుదురునవంబర్ 23 మేజర్ న్యూస్(సూర్య) వైయస్సార్ టిపి జిల్లా నాయకులు గుగులోతు రాము నాయక్ బారాస ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని గ్రహించి పార్టీలో చేరినట్లు తెలిపారు. గురువారం మహబూబాబాద్ లోనిబిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ అభ్యర్థి బానోతు శంకర్ నాయక్ ఆధ్వర్యంలో మండలంలోనిరత్తిరాం తండాకుచెందిన వైయస్సార్ టిపి జిల్లా నాయకులు రాము నాయక్ బారాసతీర్థం పుచ్చుకున్నారు. అనంతరం రామునాయక్ మాట్లాడుతూ భారాస లో జరిగిన అభివృద్ధి చూసి,వైయస్సార్ టిపి తమనుఆగం చేసిందనినాన్నతో బారాసాలోకి ఆనందంగా శంకరన్నచెంతకు చేరామని అన్నారు.తనతో పాటు 20 కుటుంబాలు బారాసాలో



చేరారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బారాస మండల అధ్యక్షులు వెంకటరెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు భీముడు నాయక్,ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షులు కాసం వెంకటేశ్వర్ రెడ్డి,అభివృద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్,మీడియా ఇంచార్జ్ ఎడ్ల మహేష్,మాన్సింగ్ తదితరులు ఉన్నారు.

# అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరిక...



కేసముద్రం,నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మండలం అమీనాపురం గ్రామంలో డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బి.ఆర్.ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బీఆర్ఎస్ రైతు సంఘం ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణ,కోశాధికారి సింగిరెడ్డి కరుణాకర్,కార్యదర్శి లింగాల యాకన్న, సభ్యులు ఎర్రంశెట్టి సురేష్ లకు డీసీసీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమీనాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో అధిక ఓట్లను డాక్టర్ మురళి నాయక్ చేతి గుర్తుపై వేసి మెజారిటీని చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి,గ్రామ ఉపసర్పంచ్ ఆరిద్రపు శ్రీనివాస్,వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుల రవి,యార సాగర్, కొనకటి మహేందర్ రెడ్డి, ఎర్రం శెట్టి అశోక్, శేకిడి సతీష్, సోలపురం విజయ్,అంబటి నాగమల్లు,కొనకటి యాకన్న పాల్గొన్నారు.

# వచ్చేది కారే...అభివృద్ధి చేసేది డిఎస్ ఆరే

**కారు గుర్తు కు ఓటెయ్యాలి... రెడ్యానాయక్ ను భారీ మెజార్టీ తో గెలిపించాలి**

**విరారం,విస్సంపల్లి లో ముస్లిం మైనార్టీ నాయకుల విస్తృత ప్రచారం**

మరిపెడ, నవంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య): బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్యానాయక్ విజయం కోసం బీఆర్ ఎస్ పార్టీ ప్రచారం లో ముస్లింమైనార్టీ నాయకుల జోరు అందు కున్నారు. మరిపెడ, చిన్నగూడూరు మండలాల్లో ముస్లిం మైనారిటీ నాయకులు మహిళలతో కలిసి విరారం, విస్సంపల్లి, లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యానాయక్ సాదించిన అభివృద్ధిని చూసి మరిపెడ మండలంలో ఈ.. ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారుగుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మహిళ నాయకులు షహీద,జిల్లా జెడ్పి కో అప్షన్,మహబూబ్ పాషా, మరిపెడ మైనార్టీ పట్టణ అధ్యక్షులు లతీఫ్, మైనార్టీ నాయకులు యాకుబ్ పాషా, కో అప్షన్ ఖరన్ హుస్సేన్, పాషా,రహీం, మహిళ నాయకులు పాల్గొన్నారు.



# హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగం



**ఇనుగుర్తి నవంబర్ 23 మేజర్ న్యూస్( సూర్య):**

ఇనుగుర్తి మండలం లోని వివిధ గ్రామాలలో 80 సంవత్సరాల పైబడిన వృద్ధులు 44 మంది వికలాంగులు 23 మంది మొత్తం 67 మంది పోస్టల్ బ్యాలెట్ కు అర్హులుగా గుర్తించి నాలుగు బృందాలు పర్యటించి హెూమ్ ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించినట్లు తహసిల్దార్ తోట సూర్యనారాయణ తెలిపారు. హెూమ్ ఓటింగ్ తహశీల్దార్ పర్యవేక్షణలో దిగ్విజయంగా పూర్తి చేశారు.వృద్ధులు, వికలాంగులు ఓటింగ్ పాల్గొన్నారు. రిటైర్డ్ టీచర్ పంజాల సత్తయ్య, ఓటింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు బిఎల్వోలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గులు గుడు గులుగుడే గుద్ధుడు గుద్దుడే కారు గుర్తుకే మా ఓటు

**-మహబూబాద్ యూత్ ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాస్ రెడ్డి**

**బడుగు బలహీన ఆశాజ్యోతి అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోతున్న బానోత్ శంకర్ నాయక్**

**కారు గుర్తుకు ఓటు వేద్దాం**

ఇనుగుర్తి నవంబర్ 23 మేజర్ న్యూస్ ( సూర్య) బిఆర్ఎస్ మహబూబాబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మనసున్న మహారాజు బానోత్ శంకర్ నాయక్,రెండుసార్లు భారీ మెజారిటీతో విజయం సాధించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ను మూడోసారి కూడా అత్యధిక భారీ మెజార్టీతో విజయం సాధించాలని బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జి బండారు శ్రీనివాస్ రెడ్డి,ఇంటింటి ప్రచారం నిర్వహించారు రానున్న ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ కు బ్రహ్మరథం పట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అదేవిధంగా శంకర్ నాయక్ యొక్క రుణం తప్పకుండా తీర్చుకునేందుకు మా చిన్న నాగారం గ్రామ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేస్తున్నాను. అదేవిధంగా మన ప్రియతమా నాయకుడు మన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన పథకాలను మరియు ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు అర్థమయ్యేటట్లు చెప్పుతూ మహబూబాబాద్ ప్రజల ఆశాజ్యోతి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా దూసుకుపోతున్న బానోత్ శంకర్ నాయక్ గెలుపుకు కృషి చేస్తాను. ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో రాబోయే రోజులలో పేద ప్రజలకు ఒక గొప్ప వరం లాంటిది బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు మంచి జరుగుతుంది. కాబట్టి భారీ మెజార్టీతో ముచ్చటగా మూడోసారిగా మన బానోత్ శంకర్ నాయక్ ను గెలిపించుకొని మంత్రిగా చూద్దాంఅన్నారు.



# బిఆర్ఎస్ లో చేరిన ఎంపీటీసీ నాగమణి

**గార్ల నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య)**

మండల పరిధిలోని సీతంపేట ఎంపీటీసీ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగమణి గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు కేటీఆర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు ఎంపీపీ శివాజీ చౌహన్ బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బుడిగ మురళి పాల్గొన్నారు.



# సివిజిల్ యాప్ ద్వారానే ఫిర్యాదులు అందాలి



**–జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య):

తెలంగాణ శాసన సభ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను,సి విజిల్ యాప్ ద్వారా అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.ఎఫ్ఎస్టిద్వారా కూడా ఫిర్యాదులు అందించవచ్చుని జిల్లా కలెక్టర్ కార్యలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన 1950కు కాల్ చేసి చెప్పవచ్చునన్నారు.ఇప్పటివరకు సి విజిల్ యాప్ ద్వారా 83 ఫిర్యాదులు అందాయన్నారు వాటిల్లో 63 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు.

మిగతా 18 పిర్యాదులకు సరిఅయిన కారణం లేనందున వాటిని నిలుపుదల చేయడం జరిగిందన్నారు.డబ్బు పంపిణీ కి సంబందించి 12 కేసులు, నిషేదిత కాలములో ప్రచారం నిర్వహించినందుకు 2 కేసులు, అనుమతి లేకుండా టపాసులు పేల్చుట పై 2 కేసులు, మద్యం పంపిణీ లో 2 కేసులు, గోడ పత్రికలు, బ్యానర్ లను నిషేదిత ప్రాంతములలో అతికించుట, నిర్దేశిత కాలం తదనంతరం మైకులను ఉపయోగించినందులకు 4 కేసులు, ప్రార్ధనా స్థలాలో ప్రచారం చేసినందులకు ఒక కేసుఇతర కారణాలతో 25 కేసులను పరిష్కరించామ న్నారు. వీటిలో ప్లయింగ్ స్క్వా డ్ ద్వారా 5 కేసు లకు పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడమైనది. మిగతా వాటిపై తగు చర్యలు తీసుకొనుట జరిగిందన్నారు.,సి విజిల్ యాప్ ద్వారానే కాక ప్రత్యామ్నాయ పద్ధతి ద్వారా అందిన పిర్యాదులను కూడా పరిగణనలోనికి తీసుకొని, వాటిని ఎఫ్ ఎస్సీటి ద్వారా తనిఖీ చేయించామన్నారు. వాటిలో ఇప్పటి వరకు 71 ఫిర్యాదులు రాగా, 23 ఫిర్యాదులకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. వీటిలో అబార్కి శాఖ కి సంబందించి 33 కేసులు, డబ్బు పంపిణీ మూడుకేసులు, పోస్టర్లు, బ్యానర్ లకు సంబంధించి 8 కేసులు, ఇతరములు 27 కేసులు పరిష్కరించామన్నారు.అలాగే పోలీస్ , అబార్కి శాఖల ద్వారా కూడా కేసులు నమోదు చేశామన్నారు.అదేవిధంగా, పోలీస్, ఎఫ్ ఎస్ టి మరియు ఎస్ ఎస్ టి తనిఖీ ల ద్వారా ఆధారాలు చూపించని,అనుమానాస్పదంగా డబ్బు తరలిస్తున్న వారినుండి ఇప్పటివరకు రూ. 3,45,79,301/- మరియు 26,50,650/- విలువైన మద్యం ఇతర సామాగ్రి ని స్వాధీన పరుచుకున్నామన్నారు.

## భౌతికయానికి నివాళులర్పించిన గుడిపూడి గోపాల్ రావు



రాయపర్తి మేజర్ న్యూస్ సూర్య నవంబర్ 23 మండల కేంద్రంలో సీనియర్ రిపోర్టర్(ప్రజా పక్షం ) దినపత్రిక రిపోర్టర్ గుండెపోటుతో మరణించగావారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మండల పార్టీ ఇన్చార్జి గుడిపూడి గోపాల్ రావు.వారి వెంట బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులుమునవత్ నరసింహ నాయక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్రావు, ఎండి నయీమ్,అశోక్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటుహక్కు వినియోగించుకోవడం మన అందరి కర్తవ్యం




**–జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్, 23,మేజర్ న్యూస్ (సూర్య):

ఓటుహక్కు వినియోగించు కోవడం మన అందరి కర్తవ్యమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక అన్నారు.గురువారం భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో ఓటింగ్ శాతం పెంచేందుకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి స్వీ ప్ నోడల్ అధికారి సన్యాసయ్య ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమాల ద్వారా చేపట్టిన వాక్ తాన్... కార్యక్రమాన్ని మూడు కోట్ల వద్ద జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం కలెక్టర్ కూరగాయల మార్కెట్లో విక్రయిదారులతో మాట్లాడారు ఓటు హక్కు పై అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు ఓటు వేయటం ప్రతి ఒక్కరు బాధ్యతగా గుర్తు చేశారు అందరూ ఓటు వేయాలని ఓటింగ్ శాతం పెంచాలని కోరారు.భారీగా చేపట్టిన ఈ ర్యాలీ మూడు కోట్ల నుండి కోర్టు, మార్కెట్, మీదుగా నెహ్రూ సెంటర్ వద్దకు కొనసాగింది. వాకర్స్ అత్యధికంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి రామారావు సహకార శాఖ అధికారి ఖుర్షీద్, యువజన క్రీడా శాఖ అధికారి అనిల్ కుమార్ వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సి విజిల్ యాప్ ద్వారానే ఫిర్యాదులు అందాలి



**–జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక**

మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్ 23,మేజర్ న్యూస్ (సూర్య):

తెలంగాణ శాసన సభ సాధారణ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను,సి విజిల్ యాప్ ద్వారా అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక తెలిపారు.ఎఫ్ఎస్టిద్వారా కూడా ఫిర్యాదులు అందించవచ్చుని జిల్లా కలెక్టర్ కార్యలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసిన 1950కు కాల్ చేసి చెప్పవచ్చునన్నారు.ఇప్పటివరకు సి విజిల్ యాప్ ద్వారా 83 ఫిర్యాదులు అందాయన్నారు వాటిల్లో 63 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. మిగతా 18 పిర్యాదులకు సరిఅయిన కారణం లేనందున వాటిని నిలుపుదల చేయడంజరిగిందన్నారు.డబ్బు పంపిణీ కి సంబందించి 12 కేసులు, నిషేదిత కాలములో ప్రచారం నిర్వహించినందుకు 2 కేసులు, అనుమతి లేకుండా టపాసులు పేల్చుట పై 2 కేసులు, మద్యం పంపిణీ లో 2 కేసులు, గోడ పత్రికలు, బ్యానర్ లను నిషేదిత ప్రాంతములలో అతికించుట, నిర్దేశిత కాలం తదనంతరం మైకులను ఉపయోగించినందులకు 4 కేసులు, ప్రార్ధనా స్థలాలో ప్రచారం చేసినందులకు ఒక కేసుఇతర కారణాలతో 25 కేసులను పరిష్కరించామ న్నారు. వీటిలో ప్లయింగ్ స్క్వా డ్ ద్వారా 5 కేసు లకు పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేయడమైనది. మిగతా వాటిపై తగు చర్యలు తీసుకొనుట జరిగిందన్నారు.,సి విజిల్ యాప్ ద్వారానే కాక ప్రత్యామ్నాయ పద్ధతి ద్వారా అందిన పిర్యాదులను కూడా పరిగణనలోనికి తీసుకొని, వాటిని ఎఫ్ ఎస్సీటి ద్వారా తనిఖీ చేయించామన్నారు. వాటిలో ఇప్పటి వరకు 71 ఫిర్యాదులు రాగా, 23 ఫిర్యాదులకు ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. వీటిలో అబార్కి శాఖ కి సంబందించి 33 కేసులు, డబ్బు పంపిణీ మూడుకేసులు, పోస్టర్లు, బ్యానర్ లకు సంబంధించి 8 కేసులు, ఇతరములు 27 కేసులు పరిష్కరించామన్నారు.అలాగే పోలీస్ , అబార్కి శాఖల ద్వారా కూడా కేసులు నమోదు చేశామన్నారు.అదేవిధంగా, పోలీస్, ఎఫ్ ఎస్ టి మరియు ఎస్ ఎస్ టి తనిఖీ ల ద్వారా ఆధారాలు చూపించని,అనుమానాస్పదంగా డబ్బు తరలిస్తున్న వారినుండి ఇప్పటివరకు రూ. 3,45,79,301/- మరియు 26,50,650/- విలువైన మద్యం ఇతర సామాగ్రి ని స్వాధీన పరుచుకున్నామన్నారు.




# ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

నర్సంపేట ప్రతినిధి: మేజర్ న్యూస్ (సూర్య ):

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను పట్టణంలోని పార్టీ కార్యాలయంలో గురువారం నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సీనియర్ నాయకులు గజ్జి దయాకర్,నియోజకవర్గ అధ్యక్షులు బుర్రి సాగర్, మహిళా కన్వీనర్ గాదం స్వప్న యాదవ్,మండలాల కన్వీనర్లు ఒంటరి రాములు,సౌరపు ప్రసంగి,వెండి కుమార్ మండలాల కార్యకర్తలు, బివిఎఫ్ టీం సభ్యులు పాల్గొన్నారు.



# వర్ధన్నపేట బిజెపి ఎన్నికల ప్రసార సభలో పాల్గొన్న కేంద్రమంత్రి అర్జున్ ముండా





వర్ధన్నపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య )
గ్రామం నుండి రాష్ట్రం దేశం అభివృద్ధి చెందాలంటే అది భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా అన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రమైన వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో జరిగిన బిజెపి ఎన్నికల ప్రసార సభలో ఝార□ండ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత కేంద్ర గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా పాల్గొని మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలు తండాలు గ్రామాలు అభివృద్ధి చెందాలంటే అది భారతీయ జనతా పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. దానికి ఉదాహరణ నేను ఒక మారుమూల ప్రాంతంలో చిన్న కుటుంబంలో పుట్టి ఎమ్మెల్యేగా మంత్రిగా ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రి అయ్యానంటే అది నరేంద్ర మోడీ సారధ్యంలోని భారతీయ జనతా పార్టీలోనే సాధ్యమవుతుందని అన్నారు. నీళ్లు నిధులు నియమాకాల కోసం ఏర్పడిన తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలనగా మార్చి దోచుకున్నదని 2018 మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలైన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి అమలుపరచలేదని విమర్శించారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తే వరి ధాన్యం మద్దతు ధర 3100గా చేస్తామని, బీసీని ముఖ్యమంత్రి చేస్తామని అన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గం బిజెపి అభ్యర్థి అయిన కొండేటి శ్రీధర్ కూడా స్థానికుడు, పేదవాడు గతంలో మాజీ ఎమ్మెల్యే వర్ధన్నపేట ను అభివృద్ధి చేసిన వాడు కాబట్టి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి భారతీయ జనతా పార్టీని గెలిపించాలని. అభ్యర్థించాడు. ఈ కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి రాధాకృష్ణన్, మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, రాష్ట్ర నాయకులు గాడి పెల్లి రాజేశ్వరరావు, జిల్లా నాయకులు కొండేటి సత్యం, తిరుపతి రెడ్డి, ప్రభాకర్, వెంకటరమణ,వర్ధన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి, వర్ధన్నపేట మున్సిపల్ కౌన్సిలర్ కొండేటి అనిత సత్యం మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదకు ఎకరం భూమి




**– దొడ్డి కొమురయ్య భూమి హక్కు పథకంతో రైతుల జీవితాల్లో వెలుగులు : గుండాల మదన్ కుమార్**

నర్సంపేట ప్రతినిధి: మేజర్ న్యూస్( సూర్య):
ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం దుగ్గొండి మండలం లోనితొగర్రాయి, గిర్నిబావి, మహ్మదాపురం,మల్లిపల్లి, తిమంపేట గ్రామాల్లో పర్యటించిన అనంతరం గిర్నిబావి కేంద్రంలో ఎన్నికల రోడ్ షోలో మాట్లాడుతూ తెలంగాణ రైతులకు, నర్సంపేట నియోజకవర్గం రైతులకు బీఎస్పీ పార్టీ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన దొడ్డి కొమరయ్య రైతు భరోసా పథకం రైతులకు ఎంతో మేలు కాబోతుందని రైతుల జీవితాలలో వెలుగును నింపబోతుందని గుండాల మదన్ కుమార్ అన్నారు. ఈ పథకం కింద భూమిలేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఎకరం సాగుభూమి ఇవ్వబోతున్నట్టు అంతేకాకుండా వరి పండించే పేద రైతులకు ఉచిత బోరు 3000 మద్దతు ధర ఇవ్వనున్నట్లు రెండు లక్షల రూపాయల వరకు వడ్డీ లేని వ్యవసాయ రుణాలు, ఐదు లక్షల వరకు స్వల్ప వడ్డీతో వ్యవసాయ రుణాలు పేర్కొన్నారు. నకిలీ విత్తనాలపై నిఘా టాస్కోర్స్ చిరుధాన్యాలకు కనీస మద్దతు ధర, పశు సంక్షేమ రక్షణకు భంగం కలవకుండా మా మేనిఫెస్టో ఉందని, నర్సంపేట నియోజకవర్గ రైతులు,ప్రజలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గజ్జి దయాకర్, మహిళ యువ నాయకురాలు షణ్ముఖిరాని, కిషోర్, ఝాన్సీ రాణి, మండల కన్వీనర్ వెండి కుమార్, తాళ్లపల్లి రమేష్, కపిల్, దేవరాజ్, చందు తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## స్పెషల్ పోలీస్ అబ్సర్వర్ అధికారి జిల్లాకు రాక



మహబూబాబాద్ ప్రతినిధి, నవంబర్23,మేజర్ న్యూస్ (సూర్య):
స్పెషల్ పోలీస్ అబ్సర్వర్ రిటైర్డ్ అధికారి దీపక్ మిశ్రా జిల్లాకు గురువారం చేరుకున్నారు. జనరల్ అబ్జర్వర్ ఇరా సింఘాల్, పోలీస్ అబ్జర్వర్ ఆకాష్ తోమర్, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ బాబు రాయ లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ లతో ఎన్నికల నిర్వహణ తీరుపై సమీక్షించారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే



**ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ మైనార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అక్బర్**

వర్ధన్నపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య )
వర్ధన్నపేట మండలంలోని కట్రాల గ్రామంలో మైనార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి అక్బర్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీల కరపత్రంలు పట్టుకొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అక్బర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు పేద ప్రజల అభివృద్ధికి దోహదపడతాయని ఇంటింటికి తిరుగుతూ ఆరు గ్యారంటీలను వివరిస్తూ ప్రచారం నిర్వహించామని తెలిపారు. గత 10 సంవత్సరాలలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరురి రమేష్ పేద ప్రజల భూములు లాక్కుంటూ ఎదురు తిరిగిన రైతులను కేసులపాలు చేస్తూ ల్యాండ్ మాఫియా ఇసుక మాఫియా చేస్తూ 100 ల ఎకరాలు సంపాదించాడు కానీ నియోజవర్గంలో డబుల్ బెడ్ రూమ్ లో ఏ ఊరిలో కూడా లబ్ధిదారులకు కేటాయించలేదని, దళితులకు మూడెకరాలు ఇచ్చిన దాఖలాలు లేవని ఆరూరుని సాగనంపి చేతి గుర్తుకు ఓటు వేసి కే ఆర్ నాగరాజును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ బీసీ విభాగం ఉపాధ్యక్షుడు నాంపల్లి రవీందర్ జిల్లా నాయకులు సునీత,సంజీవ,మాజీ ఎంపీటీసీ దుర్గమ్మ,కాంగ్రెస్ నాయకులు కొమ్మలు, కుమార్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికలలో పట్టుకున్న ప్రతి దానికి ఆధారాలు చూపాలి






**–పోలీస్ అబ్జర్వర్ రిటైర్డ్ అధికారి దీపక్ మిశ్రా**

మహబూబాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 23,మేజర్ న్యూస్(సూర్య):

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికలలో అక్రమంగా తరలిస్తున్న వాటిని పట్టుకున్న ప్రతి ఒక్క దానికి తగిన ఆధారాలు చూపాలని ప్రత్యేక పోలీస్ అబ్జర్వర్ రిటైర్డ్ అధికారి దీపక్ మిశ్రా ఆదేశించారు.

గురువారం జిల్లాలో పర్యటించిన స్పెషల్ పోలీస్ అబ్జర్వర్ దీపక్ మిశ్రా ఎన్నికల నిర్వహణ తీరు పై అబ్జర్వర్లతోనూ ఎన్నికల అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జనరల్ అబ్జర్వర్ ఇరా సింఫాల్,ఎన్నికల వ్యయ ఖర్చుల పరిశీలకులు బాబురాయ, ఎన్నికల పోలీస్ పరిశీలకులు ఆకాష్ తోమర్ ల సమక్షంలో ప్రత్యేక పోలీస్ పరిశీలకులు రిటైర్డ్ దీపక్ మిశ్రా కు జిల్లా ఎస్పి డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వివరించారు.జిల్లాలో 2 పూర్తి నియోజకవర్గాలు 101 డోర్నకల్ 102 మహబూబాబాద్ నియోజకవర్గాలు ఉండగా మూడు పాలకుర్తి నియోజకవర్గం లో పెద్ద వంగర తొర్రూరు ములుగు నియోజకవర్గంలో కొత్తగూడా గంగారం ఇల్లందు నియోజకవర్గంలో గార్ల బయ్యారం పాక్షిక నియోజకవర్గాలు ఉన్నాయన్నారు.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్కు 495 లొకేషన్ లలో 773 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు.గత ఎన్నికల్లో 2018 కిగాను 7 లక్షల 74 వేల మంది జనాభా ఉండగా ప్రస్తుత ఎన్నికలు 2023కు 8 లక్షల 78 వేల జనాభా నమోదయింది అన్నారు.జిల్లాలోని తమ పరిధిలో ఉన్న రెండు నియోజకవర్గాలైన డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాలలో 539 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేయడం జరిగిందని 2018లో 4,12,896 మంది ఓటర్లు ఉండగా ప్రస్తుతం 2023 లో4,72,606 మంది ఓటర్లు నమోదయ్యారన్నారు.పిడబ్ల్యుడి ఓటర్లుగా 12,691 మంది నమోదైనట్లు తెలియజేశారు.అందులో పోలింగ్ కేంద్రాలకు రాలేక ఓటు హక్కు వినియోగించుకోలేని వారిని 997 మందిని గుర్తించి ఈనెల 23 తేదీ నుంచి 25వ తేదీలోపు హెూం ఓటింగ్ నిర్వహి స్తున్నామన్నారు.ఎన్నికల నిర్వహణలో అక్రమాలకు తావివ్వకుండా ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం స్టాటిస్టిక్ సర్వేలన్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ర్యాన్డ మైజేషన్లో భాగంగా రెండో విడత కూడా నిర్వహించడం జరిగిందన్నారు.అదేవిధంగా అక్టోబర్ 31 నవంబర్ 1 తేదీలో పిఓలు, ఏపీవోలకు మొదటి విడతగా ఎన్నికలలో పోలింగ్ నిర్వహణ పై శిక్షణా తరగతులు నిర్వహించామని అలాగే ఈ నెల 21, 22 తేదీల్లో కూడా రెండో విడతగా శిక్ష తరగతులు నిర్వహించామన్నారు.పోలింగ్ శిక్షణా తరగతుల కేంద్రాలలో పోలింగ్ విధులలో ఉన్న అధికారులకు సిబ్బందికి ఫామ్ 12 ను ఇచ్చి పోస్టల్ బ్యాలెట్ అందజేయడమే కాక వినియోగించుకునేలా ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.జిల్లాలో డోర్నకల్ నియోజకవర్గం నుండి 14 మంది అభ్యర్థులు పోటీలో ఉండగా మహబూబాబాద్ నియోజకవర్గము నుండి 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు.సువిధ యాప్ ద్వారా ఆన్లైన్ దరఖాస్తుల అందించిన 348 కి గాను 234 అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు 94 అనుమతులు తిరస్కరించడం జరిగిందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ ఎన్నికల నోడల్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన బిజెపి అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డి

నర్మేట్ట నవంబర్ 23 సూర్య మేజర్ న్యూస్ మండలంలోని రామచంద్రు తండకు చెందిన బిజెపి గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి భూక్య సాయి తండ్రి భూక్య గేమియా బుధవారం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.విషయం తెలుసుకున్న బిజెపి మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ , బీజేపీ అభ్యర్థి ఆరుట్ల దస్మంత్ రెడ్డి సోదరుడు ఆరుట్ల లోకమంత్ రెడ్డి మృత దేహానికి పూలమాల వేసి, నివాళి అర్పించి , పరామర్శించి ఆ కుటుంబానికి ఎప్పుడు ఏ ఆపద వచ్చిన సహకరిస్తామని మనో ధైర్యాన్ని కల్పించారు .అనంతరం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరుట్ల దశమంత రెడ్డి గారి సహకారంతో రూ.10000 అందజేశారు,ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ధరావత్ వినోద్ రాజబోయిన జహంగీర్ బీజేవైఎం మండల అధ్యక్షులు పోలు రాజు గ్రామ శాఖ అధ్యక్షులు మాలోత్ నాగేష్ ధరావత్ నరేష్ పాతూరి నారాయణరెడ్డి అశోక్ అనిల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కొమ్మూరి గెలుపు కోరుతూ ఇంద్రమ్మ కాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు



జనగామ ప్రతినిధి నవంబర్ 23 మేజర్ న్యూస్ సూర్య : జనగామ పట్టణం ఐదో వార్డు ఇందిరమ్మ కాలనీలో మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాపరెడ్డి గెలుపు కోసం గడపగడపకు తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకీ ఓట్లు వేసి కొమ్మూరి ప్రతాపరెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మహిళ నాయకురాలు ఎండి రజియా, ఎండి రేహన, దేవేంద్ర, మరియు నాయకులు ఎండి అయూబ్, జి మల్లారెడ్డి, సందుల చందు, పూసల సత్య, లింగాల అనిల్ కుమార్, దిగ్గోజ్ రాజు, కాసుల రాజు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## హెచ్ఐవి / ఎయిడ్స్ పై ప్రతిఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

వర్ధన్నపేట నవంబర్ 23 మేజర్ న్యూస్ (సూర్య )

గురువారం రోజున వర్ధన్నపేట మండల కేంద్రంలోని డిసెంబర్ 1వ తేదీన ప్రపంచ ఎయిడ్స్ దినం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ - స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రోగ్రాం మేనేజర్ %.ా% శాంతరాజ్ పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు హెచ్ఐవి / ఎయిడ్స్ గురించి వివరిస్తూ ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలా వ్యాప్తి చెందదో తెలియాజేశారు. ప్రతి ఒక్కరు కూడా ఈ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎయిడ్ వ్యాధి అంటూ వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి అని దీనిని అందరూ కూడా గమనించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. టోల్ ఫ్రీ నెంబర్ 1097 ఫోన్ చేసి సలహాలు సూచనలు పొందవచ్చు. ప్రిన్స్ పాల్ జితేందర్ రెడ్డి, కళాశాల లెక్చరర్స్ జ్యోతిర్మయి, మాధవి రెడ్డి, తిరుపతి అవుట్ రిచ్ వర్కర్ ప్రవళిక, మురళి సిబ్బంది సరోజన, యాకయ్య తదితరులు ఉన్నారు.



